# అత్యధిక ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమే



వీర్నపల్లి: పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర యూత్ నాయకులు


వీర్నపల్లి, నవంబర్ 4: చరిత్రలో ఎన్నడూలేని విధంగా రాష్ట్రంలో నిరుద్యోగ యువకులకు అత్యధికంగా ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకులు జక్కుల నాగరాజు, మెంగని మనోహర్, గడ్డమీది శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 6న ఎల్లారెడ్డిపేటలో నిర్వహించే ఆత్మీయ యువ సమ్మేళన వాల్‌పోస్టర్‌ను మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించడంలో రామన్న ముఖ్య పాత్ర పోషిస్తున్నారన్నారు. టీహబ్‌లాంటి వేదికలతో యువతలోని నైపుణ్యాన్ని వెలికితీసే స్టార్టప్ కంపెనీలను ప్రొత్సహిస్తున్నారన్నారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలియజేసిన ఘనత కేటీఆర్‌కే దక్కిందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో యువత ముందు నడిచిందని, అదే స్ఫూర్తితో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. ఎల్లారెడ్డిపేటలో జరిగే యూత్ మీటింగ్‌కు కేటీఆర్ హాజరవుతున్నారని, యువకులు భారీగా తరలిరావాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, యువజన విభాగం మండలాధ్యక్షుడు సామల్ల దేవరాజు, గ్రామాధ్యక్షుడు కమటం నాగరాజు, యూత్ నాయకులు షేక్ సికిందర్, కుడుకల మహేశ్, పొన్నం దేవరాజు, అన్నారం అజయ్, బెస్త రాజశేఖర్, తౌటు అజయ్, దేవేందర్, విష్ణు, యువజన విభాగం గ్రామాధ్యక్షులు పాల్గొన్నారు.

- యువ సమ్మేళనానికి యువకులు భారీగా తరలిరావాలి
- బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకుడు నాగరాజు

**యువగర్జన సభను విజయవంతం చేయండి**

వేములవాడ, నవంబర్ 4: బీఆర్ఎస్ విద్యార్థి, యువజన విభాగంలో ఆధ్వర్యంలో ఈ నెల 6న వేములవాడలో నిర్వహించనున్న యువ గర్జన సమ్మేళనానికి నియోజకవర్గంలోని విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం వేములవాడలోని బీఆర్ఎస్ కార్యాలయంలో యువ గర్జన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ గర్జన సమ్మేళనానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ హాజరవుతున్నారని తెలిపారు. ఇక్కడ యువజన విభాగం నియోజకవర్గ కోఆర్డినేటర్ ఈర్లపల్లి రాజు, వెంగళ శ్రీకాంత్, గోలి మహేశ్, నిమ్మశెట్టి విజయ్, గుండెకారుల నరేశ్, మంద రాజేందర్, వనపట్ల సందీప్‌రెడ్డి, పోతు అనిల్, చెట్టిపెల్లి నరేశ్, వంగ ప్రవీణ్, పసుల అంజి, కొడగంటి శ్యాం, బత్తుల మహేందర్, కాసర్ల అరుణ్, మంద శేఖర్, గబ్బర్‌సింగ్, నీరటి కిరణ్ పాల్గొన్నారు.

# మనసున్న మారాజు మంత్రి కేటీఆర్



గట్టు బాల్‌రెడ్డి కుటుంబానికి బీమా చెక్కు అందజేస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, నేతలు

సిరిసిల్ల రూరల్, నవంబర్ 4: కార్యకర్తలను అన్ని విధాల ఆదుకుంటున్న మనసున్న మంత్రి కేటీఆర్ అని సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు కొనియాడారు. శనివారం తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లెలో బీఆర్ఎస్ కార్యకర్త ,యువరైతు గట్టు బాల్‌రెడ్డి కుటుంబ సభ్యులకు పార్టీ ప్రమాద బీమా రూ.2లక్షల చెక్కును బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఎంపీపీ పడిగెల మానస, ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టు బాల్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మంత్రి కేటీఆర్ బాల్‌రెడ్డి భార్యకు ఔట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగం అందించారని, రైతు బీమా రూ.5లక్షలు అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు పడిగెల రాజు, పుర్మాణి రాంలింగారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, సర్పంచ్ నకీర్తి బాలమల్లు, ఎంపీటీసీలు గుగ్గిల్ల లావణ్య, కోడి అంతయ్య, గుగ్గిల్ల ఆంజనేయులుగౌడ్, సురువు వెంకట్, మాసిపెద్ది రవీందర్‌రావు, అన్‌రెడ్డి రాజిరెడ్డి, శ్రీకాంత్‌రావు, సురేశ్, సింగిరెడ్డి ముత్యంరెడ్డి, రామచంద్రం ఉన్నారు.

**మాజీ సర్పంచ్‌కు చిక్కాల పరామర్శ**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేటలో మాజీ సర్పంచ్ అనవేని బాలయ్యాయాదవ్‌ను సెస్ చైర్మన్ చిక్కాల రామారావు శనివారం పరామర్శించారు. ఆయన వెంట కౌన్సిలర్ పాతూరి రాజిరెడ్డి, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ పట్టణాధ్యక్షుడు నర్మేట ప్రభుదాస్, మాజీ సర్పంచ్ పోచవేణి గంగయ్యా యాదవ్, సీనియర్ నేత పోచవేణి ఎల్లయ్య యాదవ్, పసుల నాగరాజు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, నాఫ్స్‌కాబ్ చైర్మన్

వీర్నపల్లి, నవంబర్ 4: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు తోట ఆగయ్య, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బాబాయిచెరువుతండా, మద్దిమల్లకు చెందిన భూక్యా సంతోష్, రాజేశ్, మల్లయ్య, ఇస్తారి పార్టీలో చేరారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మంత్రి కేటీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు మల్లారెడ్డి, గుగులోత్ శ్రీరాం నాయక్, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, సర్పంచ్ పాటి దినకర్, నేతలు రఫీ, రాములు, రవి పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీలకు కాలం చెల్లింది

బోయినపల్లి, నవంబర్ 4 : కాంగ్రెస్, బీజేపీలకు కాలం చెల్లిందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం బూర్గుపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలు ఇచ్చే హామీలు, మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వారు చెప్పే హామీలను ప్రజలు విశ్వసించడం లేదని చెప్పారు. ఉమ్మడి జిల్లా నాయకుడు అమిత్‌కుమార్, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్యా, రైతుబంధు సమితి కన్వీనర్ లచ్చిరెడ్డి, సెస్ డైరెక్టర్ సుధాకర్, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ లచ్చయ్యా, కొండగట్టు ఆలయ కమిటీ సభ్యుడు రవీందర్ పాల్గొన్నారు.

## యాదాద్రిలో పూజలు

సిరిసిల్ల రూరల్, నవంబర్ 4: సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని, మంత్రికేటీఆర్‌కు లక్షకుపైగా మెజార్టీ రావాలని తంగళ్లపల్లి మండలం చిన్నలింగాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నేతలు యాదాద్రిలోని నర్సింహస్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీలను ప్రదర్శించారు. సర్పంచ్ మాసిరెడ్డి అవినాష్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ శ్యాగ దేవేందర్, మాజీ డైరెక్టర్ ఏనుగు రాజేశ్వర్‌రావు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రేగుల అనిల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుర్రం సతీశ్‌రెడ్డి, రైతు సెల్ మండలాధ్యక్షుడు మహిమల మోహన్‌రెడ్డి, చిరంజీవి ఉన్నారు.

## వరహరరావుకు డాక్టర్ వైరాగ్యం కంటి ఆపరేషన్

బోయినపల్లి, నవంబర్ 4 : విరసం నేత వరహరరావుకు శనివారం హైదరాబాద్ సరోజిని కంటి దవాఖానలో సూపరింటెండెంట్ వైరాగ్యం రాజలింగం కంటి ఆపరేషన్ చేశారు. ఈ సందర్భంగా విరసం నేత రాజలింగంకు కృతజ్ఞతలు తెలిపారు. వైరాగ్యం రాజలింగం మండలంలోని కొదురుపాకకుచెందిన వారు కావడం గమనార్హం.

# ఎన్నికల ప్రచార ఖర్చును పకడ్బందీగా నమోదు చేయాలి

- జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు మణిగండసామి
- కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం

కలెక్టరేట్, నవంబర్ 4: అసెంబ్లీ ఎన్నికలలో పార్టీలు ఎన్నికల ప్రచారం కోసం అభ్యర్థులు చేసే ఖర్చును పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు మణిగండసామి ఆదేశించారు. శనివారం సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి వచ్చిన ఆయన కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్‌మహాజన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిస్టిక్స్, వీడియో సర్వేలైన్స్, వీడియో వ్యూయింగ్, అకౌంటింగ్ బృందాల పనితీరును కలెక్టర్, ఎస్పీలు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా మణిగండసామి మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థికి రూ.40 లక్షల వ్యయ పరిమితి ఉందన్నారు. వ్యయ పరిశీలన బృందం అభ్యర్థుల వ్యయంపై షాడో రిజిస్టర్లు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ప్రతిరోజు సమర్పించే నివేదికల కాపీ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సంబంధిత అధికారులు సమర్పించేలా చూడాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లోని సమీకృత కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు. 1950 టోల్ ఫ్రీ నంబర్, సీ-విజిల్ యాప్, కంట్రోల్ రూమ్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను క్షేత్ర స్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పరిష్కరిస్తున్నామని కలెక్టర్ వివరించారు. చెక్‌పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, ఎన్నికల వాహనాల మూవ్‌మెంట్‌ను జీపీఎస్ ఆధారిత కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం కోసం వచ్చే ప్రకటనలను పరిశీలిస్తూ నిబంధనల మేరకు ఉన్న ప్రకటనలకు అనుమతులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. నోడల్ అధికారులు రామకృష్ణ, స్వప్న, డీపీఆర్వో మామిండ్ల దశరథం, సీపీవో శ్రీనివాసచారి, లేబర్ అధికారి రఫీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వినోద్‌కుమార్, జౌళిశాఖ అధికారి సాగర్, లైజన్ అధికారి నర్సింహులు ఉన్నారు.

**ఎన్నికల ఖర్చులపై ఫిర్యాదులుంటే తెలియజేయాలి**

జిల్లాలో పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల ప్రచార ఖర్చులపై ఫిర్యాదులుంటే తనకు తెలియజేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకుడు మణిగండసామి కోరారు. ప్రచారానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులున్నా సిరిసిల్ల పట్టణంలోని పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్‌లో ఫిర్యాదు చేయవచ్చన్నారు. స్వయంగా రాలేని వారు తమ ఫిర్యాదులను మొబైల్ నంబర్ 89771 24147కు ఫోన్ చేసి తెలుపవచ్చునని సూచించారు.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ ఉరడి రేణ, W/o బాలయ్య, బస్వాయిపేట గ్రామం, కోనరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన రేకుల ఇల్లు H.No. 1-127, మరియు దీని ఖాళీస్థలం కలిపి దీని యొక్క మొత్తం విస్తీర్ణం: 605 చ||గ||, దీని యొక్క సర్వే నెం. 10/B, బావుసాయిపేట్ గ్రామం, కోనరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 04-11-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

## సరిహద్దు చెక్ పోస్టు వద్ద అప్రత్తమత్తంగా ఉండాలి

రుద్రంగి, నవంబర్ 4: సరిహద్దు చెక్ పోస్టు వద్ద అప్రత్తమత్తంగా ఉంటూ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున శనివారం రుద్రంగి చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీ, రిజిస్టర్ పరిశీలించడంతో పాటు పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100కి సమాచారం అందించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం రుద్రంగి, మానాల, బడితండాలోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ కిరణ్‌కుమార్, ఎస్ఐ రాజేశ్, చెక్‌పోస్టు సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**సమస్యాత్మక కేంద్రాల్లో ఎస్పీ పర్యటన**

చందుర్తి ,నవంబర్ 4: శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను శనివారం ఎస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించారు. మల్యాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్ర పరిసర ప్రాంతాలను గమనించారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ డీఎస్పీ నాగేంద్రాచారి, సీఐ కిరణ్ కుమార్, ఎస్ఐ సిరిసిల్ల అశోక్ ఉన్నారు

## బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

ముస్తాబాద్, నవంబర్ 4: బీఆర్ఎస్ కార్యకర్తలు కేటీఆర్ గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రచారంలో పాల్గొనాలని ఆదేశించారు. మాజీ సర్పంచ్ మట్ట రాజిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ శీలం జానాబాయి, ఎండీ సర్వర్ పాషా, గుర్రాల రమేశ్‌రెడ్డి, రాసమడుగు సంతోష్‌రావు, బాలసాని శ్రీనివాస్, చెవుల మల్లేశ్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యుడు సతీశ్, పల్లె సత్యం, ఎండీ నవాజ్, కోఆప్షన్ సభ్యులు సాదుల్‌పాషా, అన్వర్, కార్యకర్తలు, యువజన సంఘాల, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల కరపత్రాల ఆవిష్కరణ

సిరిసిల్ల రూరల్, నవంబర్ 4: తంగళ్లపల్లి మండలం కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం బీఆర్ఎస్ మైనార్టీలకు అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను మండల మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ హమీద్ ఆధ్వర్యంలో ఎంపీపీ పడిగెల మానస ఆవిష్కరించారు. మైనార్టీలకు అండగా ఉన్న కేసీఆర్‌కు అండగా ఉండాలని కోరారు. మైనార్టీ జిల్లా ఇన్‌చార్జి అంజద్ పాషా, మహమూద్ , బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు బండి జగన్, మైనార్టీ మండల మహిళా అధ్యక్షురాలు సాహెదా బేగం, జాగృతి అధ్యక్షుడు కందుకూరి రామాగౌడ్, మైనార్టీ నేతలు అబూబకర్, ఎండీ బూషామియా, నూరుద్దీన్ ఉన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. ఎర్రవెల్లి సులోచన, W/o గోపలచారి, కిషన్‌దాస్‌పేట్ గ్రామం, ఎల్లారెడ్డిపేట్ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన గూన పెంకుటిల్లు H.No. 10-6, మరియు దీని యొక్క ఖాళీస్థలం కలిపి మొత్తం దీని విస్తీర్ణం: 201.63 చ||గ||, ఎల్లారెడ్డిపేట గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 04-11-2023 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558